
andhrajyothy.com మంగళవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.8, కనిష్ఠం 24.6

ఆంధ్రజ్యోతి

నిజామాబాద్ జిల్లా వార్తలు

5

బుధవారం 14 ఆగస్టు 2024



ప్రారంభమైన బీఈడీ సెమిస్టర్ పరీక్షలు

డిచ్‌పల్లి, ఆగస్టు 13: తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో బీఈడీ 4వ సెమిస్టర్ రెగ్యులర్‌తో పాటు 1,2,3,4 సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి వర్సిటీ పరిధిలో గిరిరాజ్ కళాశాల, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేంద్రాల్లో పరీక్షలు జరిగాయని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంట చంద్రశేఖర్ తెలిపారు. ఉదయం జరిగిన పరీక్షకు 86మంది విద్యార్థులకు గాను 78 మంది హాజరయ్యారని, మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 1308మంది విద్యార్థులకు గాను 1268 హాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ తెలిపారు.



టీయూలో ఖాళీల భర్తీ ఎప్పుడు?

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం..

తెలంగాణ విశ్వవిద్యాలయంలోని టీచింగ్, నాన్‌టీచింగ్ ఖాళీల విషయంపై ఉన్నత విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. విశ్వవిద్యాలయం పరిధిలో ఖాళీలు ఎక్కువగా ఉన్నప్పటికీ.. విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడకుండా అకాడమిక్ కన్సల్టెంట్లను నియమించి తరగతులను సక్రమంగా నిర్వహిస్తున్నాం. విద్యార్థులకు కావాల్సిన ఏర్పాట్లను చేస్తున్నామం. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఆధారంగానే సమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. ప్రతీ సంవత్సరం ఉన్నత విద్యా ప్రమాణాలు మెరుగుపడే విధంగా అందరి సహకారంతో కృషి చేస్తున్నాం.

-ప్రొఫెసర్ యాదగిరి, టీయూ, రిజిస్ట్రార్

- తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఏళ్లుగా భర్తీ కాని పోస్టులు
- టీచింగ్, నాన్‌టీచింగ్‌లో భారీగా పోస్టుల ఖాళీలు
- అకాడమిక్ కన్సల్టెంట్లు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ద్వారానే సేవలు
- ప్రమాణాల్లో వెనకబడుతున్న విశ్వవిద్యాలయం
- పట్టించుకోని పాలకులు, అధికారులు

నిజామాబాద్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): తెలంగాణ విశ్వవిద్యాలయం ఏర్పడి రెండు దశాబ్దాలు దగ్గర పడుతున్నా.. ఇప్పటికీ మార్పు లేదు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఏర్పాటైన ఈ యూనివర్సిటీకి పూర్తిస్థాయిలో సిబ్బందిని భర్తీ చేయకపోవడంతోపాటు మౌలిక వసతులను కల్పించకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్నత విద్యా కోర్సులను నిర్వహిస్తున్నా ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించకపోవడంతో ప్రమాణాలు పెరగడమూ లేదు. రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలోను ర్యాంకుల్లో ఉండటమూ లేదు. ఉన్నత విద్యలో పట్టాలు తీసుకొని వెళ్తున్నా.. ప్రమాణాలు ఎక్కువగా లేకపోవడం వల్ల ఉపాధికి దూరంగా ఉంటున్నారు. విశ్వవిద్యాలయం పరిధిలో పూర్తిస్థాయిలో శిక్షణ అందకపోవడం వల్ల క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లు కూడా కొద్ది మందికే రావడం వల్ల మిగతా పట్టాలు పొందిన వారు ఉద్యోగాల కోసం తిప్పలు పడుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా ఉన్నత విద్యపై దృష్టి పెట్టకపోవడం విశ్వవిద్యాలయం పాలనను పట్టించుకోకపోవడం వల్ల ప్రతీ సంవత్సరం ప్రమాణాలు పెరగాల్సి ఉన్నా దిగజారి పోతున్నాయి. అన్ని అంశాల్లో జాతీయ స్థాయిలో వెనకబడుతున్నాయి. కేంద్ర మానవ వనరుల శాఖ ప్రకటించిన నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ ర్యాంకుల్లో రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లోని ఒక ఉస్మానియా మినహా ఏ విశ్వవిద్యాలయం కూడా వందలోపు ర్యాంకును సాధించలేదు. ర్యాంకింగ్ ప్రమాణాల ప్రకారం జాబితాలో విశ్వవిద్యాలయాలు చోటు చేసుకోలేదు. తెలంగాణ విశ్వవిద్యాలయం కూడా ర్యాంకు జాబితాలో రాలేదు.

ఉమ్మడి రాష్ట్ర హయాంలో టీయూ ప్రారంభం

విశ్వవిద్యాలయాన్ని తెలంగాణ ఉద్యమం సమయంలో ఏర్పాటు చేశారు. ఉమ్మడి రాష్ట్ర హయాంలో 2006 నవంబర్ 28లో ఈ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించారు. మొదట గిరిరాజ్ కళాశాలలో నిర్వహించిన ఈ విశ్వవిద్యాలయాన్ని తదనంతరం డిచ్‌పల్లిలోని మెయిన్ క్యాంపస్‌కు తరలించారు. ఈ విశ్వవిద్యాలయం పరిధిలో మొత్తం 26 కోర్సులను నిర్వహిస్తుండగా దీని పరిధిలో భిక్కనూరులోని సౌత్ క్యాంపస్, సారంగపూర్‌లోని బీఈడీ క్యాం పస్ కూడా కొనసాగుతోంది. విశ్వవిద్యాలయంలో తగినంత సిబ్బందిని మాత్రం నియమించలేదు. అసిస్టెంట్ ప్రొఫెసర్ల నుంచి ప్రొఫెసర్ల వరకు సగం పోస్టులు ఇప్పటికీ ఖాళీగానే ఉన్నాయి. నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించకుండా ఔట్‌సోర్సింగ్ ద్వారానే తీసుకొని కొనసాగిస్తున్నారు. అకాడమిక్ పోస్టులను భర్తీ చేయకపోవడం వల్ల కన్సల్టెంట్‌లను నియమించి తరగతులను నిర్వహిస్తున్నారు. ఏళ్ల గడుస్తున్నా ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు పట్టించుకోకపోవడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పలు దఫాలు దర్నాలు నిర్వహించి రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం మాత్రం లేదు. తరగతుల భవనాల నుంచి వసతి గృహాల వరకు ఇబ్బందులే ఉన్నాయి. ఉన్నత విద్యలో పలు రకాల కోర్సులను నిర్వహిస్తున్నా పూర్తిస్థాయి సిబ్బంది లేకపోవడం వల్ల ప్రమాణాలు మెరుగుపడటం లేదు.

టీచింగ్ స్టాఫ్ లేక పెరగని ప్రమాణాలు

న్యాక్ గుర్తింపు వచ్చినా తగినంత టీచింగ్ స్టాఫ్ లేకపోవడం వల్ల ప్రమాణాలు పెరగడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉన్నత విద్యకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం ఏళ్ల తరబడి ఖాళీలను భర్తీ చేయకపోవడం విశ్వవిద్యాలయంలో మౌలిక వసతులను మెరుగుపర్చకపోవడం వల్ల ప్రమాణాలు పెరగడం లేదు. జాతీయ స్థాయి ర్యాంకులను అందుకోవడం లేదు. అన్ని విభాగాల్లో టీచింగ్ పోస్టులు భర్తీ అయితే పరిశోధనలు పెరగడంతో పాటు నిధులు కూడా వచ్చేవి. వివిధ సంస్థల నుంచి ఫండింగ్ పెరిగేది. ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం విశ్వవిద్యాలయం పరిధిలో మౌలిక వసతులు మెరుగుపర్చకపోవడం వల్ల ప్రమాణాలు తగ్గిపోతున్నాయి. ఉన్న సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో సమయం కేటాయించకపోవడం ఇన్‌చార్జి బాధ్యతలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం వల్ల కొన్ని విభాగాల్లో తరగతులు కూ డా నిర్వహించ డం కష్టంగా మా రింది. ఉన్న టీచింగ్ స్టాఫ్‌లో ఎక్కువ మంది ప్రొఫెసర్‌లు హైదరాబాద్ నుంచి అప్ అండ్ డౌన్ చేయడం వల్ల తరగతుల నిర్వహణకు కష్టం గా మారుతోంది. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థులు ఎన్నో ఆశలతో విశ్వవిద్యాలయంలో చేరిన పూర్తిస్థాయి ప్రమాణాలతో ఉన్నత విద్య అందకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. రెండేళ్ల పాటు చదువుకొని పట్టాలు తీసుకొని వెళ్తున్నారే తప్ప వారికి ఉపాధి దొరకడం కష్టంగా మారింది. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో కొద్దిమందికే ఉపాధి లభిస్తుంది.

టీయూ పరిధిలోని 19డిపార్ట్‌మెంట్లు

విశ్వవిద్యాలయం పరిధిలోని 19డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల పోస్టులకు భర్తీకి అవకాశం కల్పించారు. విశ్వవిద్యాలయం ఏర్పాటు ప్రారంభంలో 144 పోస్టులకు అనుమతులు ఇచ్చారు. ఆ తర్వాత జరిగిన రిక్రూట్‌మెంట్‌లో కేవలం 62 పోస్టులు మాత్రమే భర్తీ చేశారు. 82పోస్టులను ఖాళీగా ఉంచారు. విశ్వవిద్యాలయంలో ఇంగ్లిష్ విభాగంలో మొత్తం 7 పోస్టులకు అవకాశం ఇచ్చారు. వీరిలో కేవలం 2 పోస్టులనే భర్తీ చేశారు. తెలుగు విభాగంలో మొత్తం అసిస్టెంట్ ప్రొఫెసర్ల నుంచి ప్రొఫెసర్ వరకు 7 పోస్టులకు అవకాశం ఇచ్చారు. ఐదు పోస్టులను మాత్రమే భర్తీ చేశారు. వీరిలో ఒకరు పదవివిరమణ పొందగా మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. హిందీ విభాగంలో 7 పోస్టులకు అవకాశం ఇవ్వగా రెండు పోస్టులను మాత్రమే భర్తీ చేశారు. ఉర్దూలో ఏడు పోస్టులకు అవకాశం ఇవ్వగా మూడు పోస్టులను భర్తీ చేశారు. నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అప్లయిడ్ ఎకనామిక్స్‌లో మొత్తం 11పోస్టులకు అవకాశం ఇవ్వగా కేవలం ఐదు పోస్టులను భర్తీ చేశారు. ఆరు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అప్లయిడ్ స్టాటిస్టిక్స్‌లో 7 పోస్టులకు అవకాశం ఇవ్వగా ఒక పోస్టు మాత్రమే భర్తీ చేశారు. ఆరు పోస్టులు ఆ విభాగంలో ఖాళీగా ఉన్నాయి. బోటనీ విభాగంలో ఏడు పోస్టులకు అనుమతి ఇవ్వగా మూడు పోస్టులను భర్తీ చేశారు. నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. బయోటెక్నాలజీ విభాగంలో ఏడు పోస్టులకు అవకాశం ఇవ్వగా ఐదు పోస్టులను భర్తీ చేశారు. రెండు పోస్టులను ఖాళీగా ఉంచారు. కామర్స్ విభాగంలో ఏడు పోస్టులకు గాను రెండు పోస్టులను భర్తీ చేశారు. ఐదు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మాస్ కమ్యూనికేషన్‌లో ఏడు పోస్టులకు గాను ఇద్దరిని భర్తీ చేయగా ఐదు పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. ఫార్మస్యూటికల్ కెమిస్ట్రీలో 11 పోస్టులకు గాను నాలుగు పోస్టులను భర్తీ చేయగా ఏడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జియో ఇన్ఫర్మేటిక్స్‌లో 7 పోస్టులకు గాను 4 పోస్టులు భర్తీ చేయగా మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆర్గానిక్ కెమిస్ట్రీలో ఏడు పోస్టులకు గాను ఐదు పోస్టులు భర్తీ చేయగా రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో ఏడు పోస్టులకు గాను 5 పోస్టులు భర్తీ చేయగా రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో 8 పోస్టులకు గాను 5 పోస్టులు భర్తీ చేయగా మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. డిపార్ట్‌మెంట్ లా లో 8 పోస్టులకు గాను నాలుగు భర్తీ కాగా నాలుగు ఖాళీగా ఉన్నాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజిక్స్‌లో ఏడు పోస్టులకు గాను నాలుగు పోస్టులు భర్తీ చేయగా మూడు పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషల్ వర్క్‌లో ఏడు పోస్టులకు గాను నాలుగు భర్తీ కాగా మూడు ఖాళీగా ఉన్నాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ లైబ్రరీలో 8 పోస్టులకు గానీ ఒకటే భర్తీ చేయగా ఏడు ఖాళీలు ఉన్నాయి. ఈ విశ్వవిద్యాలయం పరిధిలోని నాన్‌టీచింగ్ విభాగంలో కూడా ఖాళీలను భర్తీ చేయలేదు. ఔట్‌సోర్సింగ్ ద్వారానే సేవలను కొనసాగిస్తున్నారు. రెగ్యులర్‌లో కేవలం 25 మంది వరకే భర్తీ చేశారు. విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన సమయంలోనే పోస్టులను భర్తీ చేస్తే ఈ పరిస్థితి ఉండేది కాదు.

ప్రతిపక్ష నాయకులవి అనవసర ఆరోపణలు

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఆర్మూర్ రూరల్, ఆగస్టు 13: రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తుంటే ప్రతిపక్ష నాయకులు అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పెర్కిట్ శివారులో జాతీయ రహదారి రోడ్డు వెంబడి జగిత్యాల జిల్లాకు వెళ్తున్న డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధికి పెట్టుబడులు తెచ్చేందుకు సీఎం కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తుంటే ప్రతిపక్ష నాయకులు అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. కానీ అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బడుగు బలహీనవర్గాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీచైర్మన్ మార చంద్రమోహన్, నిజాం సాగర్ ప్రాజెక్టు మాజీ చైర్మన్ యాల్ల సాయిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య శ్రీనివాస్, వైస్ చైర్మన్ షేక్ మున్న, పట్టణ అధ్యక్షుడు సాయిబాబాగౌడ్, మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పండిత్ పవన్, మోత్కురి లింగాగౌడ్, మాజీ సర్పంచ్ కొంగి సదాశివ్, లోక ముత్యంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పెర్కిట్‌లో డిప్యూటీ సీఎంను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎస్సీ వసతి గృహంలో ఏసీబీ తనిఖీలు

- రికార్డుల పరిశీలన
- నిత్యావసర సరుకుల తనిఖీ
- ఆహార పదార్థాల నమూనాలను సేకరించిన అధికారులు
- జిల్లాలో వరుసగా ఏసీబీ దాడులు



• రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

ఖిల్లా, ఆగస్టు 13: జిల్లా కేంద్రంలోని కోటగల్లీలో ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహంలో మంగళవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. బాలికలకు అందుతున్న వసతులపై విద్యార్థినులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినులకు పౌష్టికాహారం, శానిటరీ వసతులు, కాస్మోటిక్ వస్తువులు అందుతున్నాయా? లేదా? అని తెలుసుకున్నారు. అనంతరం ఏసీబీ డీఎస్పీ శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ.. ఏసీబీ డీజీ ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లాలో అవినీతి నిర్మూలన కోసం దాడులు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాల్లో వసతుల పట్ల నిఘా పెట్టేందుకే ఈ సోదాలు నిర్వహిస్తున్నామన్నారు. మున్సిపల్ శానిటరీ విభాగం అధికారి, తూనికలు కొలతల శాఖాధికారి, ఫుడ్‌ఇన్స్‌పెక్టర్, బిల్ ఆడిట్ అధికారుల ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. వసతిగృహంలో విద్యార్థులకు మరుగుదొడ్లు, కాస్మోటిక్స్ సకాలంలో అందుతున్నాయా? అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. పౌష్టికాహారం సక్రమంగా అందడం లేదని మెనూ ప్రకారం ఇవ్వడం లేదని, కాస్మోటిక్ వస్తువులు ఇవ్వడం లేదని, అందరికీ సరిపడా మరుగుదొడ్లు లేవని విద్యార్థినులు అధికారులకు తెలపడంతో విద్యార్థినులకు అందిస్తున్న ఆహారా పదార్థాలను పరిశీలించారు. వాటి నమూనాలను సేకరించారు. వసతి గృహంలో నిర్వహించిన సోదాల నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు. అందులో అవినీతి జరిగినట్లు రుజువు అయితే శాఖా పరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ సోదాల్లో శానిటరీ ఇన్స్‌పెక్టర్ ప్రభుదాస్, తూనికలు కొలతల శాఖాధికారి ఎండీ. సుజాత్‌అలీ, ఫుడ్ ఇన్స్‌పెక్టర్ సునీత, బిల్ ఆడిటర్ సంతోష్, ఏసీబీ ఇన్స్‌పెక్టర్లు నగేష్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులను తనిఖీ చేస్తున్న అధికారులు

ఐదు రోజుల్లో రెండో సారి తనిఖీలు

జిల్లాలో అవినీతి నిరోధకశాఖ దూకుడు పెంచింది. ఐదు రోజుల్లో రెండోసారి సోదాలకు దిగింది. రాష్ట్ర వ్యాప్త దాడుల్లో భాగంగా జిల్లాలో వరుస దాడులకు తెరలేపింది. ఐదురోజుల కితం నగర పాలక సంస్థ ఆర్‌వో ఇంట్లో సోదాలు చేసి ఆదాయానికి మించి ఆస్తులను గుర్తించిన అధికారులు మంగళవారం తెల్లవారుజామున నగరంలోని కోటగల్లీలో ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతిగృహంపై సోదాలు నిర్వహించడం కలకలం రేపింది.

• మెట్టుమర్రి పంచాయతీ విలేజ్ పార్క్‌కు కేటాయించిన స్థలం ఇదే..



పరిశీలించి చర్యలు తీసుకుంటాం..

: భాస్కర్, అటవీ శాఖాధికారి


మెట్టుమర్రి తండా పరిధిలో అటవీ భూమిని ఎవరు కబ్జా చేసినా వదిలిపెట్టేది లేదని అటవీశాఖ సెక్షన్ అధికారి భాస్కర్ స్పష్టం చేశారు. తాను నాలుగైదు రోజుల క్రితమే బదిలీపై ఇక్కడి వచ్చానన్నారు. అందువల్ల తనకు ఇక్కడి అటవీ ప్రాంతంపై పూర్తి స్థాయిలో అవగాహన రాలేదన్నారు. అయినప్పటికీ మెట్టుమర్రి పంచాయతీకి కేటాయించిన భూమిని కబ్జా చేస్తే.. వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటానని తెలిపారు. సెక్షన్ పరిధిలో నాలుగు బీట్లు ఉండగా.. బీట్ అధికారి ఒక్కరే పనిచేస్తున్నందు వల్ల తనకు ఇబ్బందిగా మారిందన్నారు. అయినా సెక్షన్ పరిధిలో ఎక్కడ అటవీ భూమి కబ్జాకు గురి కాకుండా చూస్తానని చెప్పారు. కబ్జాకు ఎంత పెద్ద మనిషి పాల్పడినా కేసులు నమోదు చేస్తానని భాస్కర్ చెప్పారు.

ప్రకృతి వనం స్థలం కబ్జా!

- మెట్టుమర్రి తండాలో కబ్జాకు గురవుతున్న పల్లె ప్రకృతి వనం భూమి
- పట్టించుకోని అధికారులు
- ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామస్థుల వేడుకోలు

సిరికొండ, ఆగస్టు 13: జిల్లాలో ఖాళీ జాగా కనిపిస్తేచాలు.. కబ్జాదారులు ఎంచక్కా ఖాళీ చేస్తున్నారు. ప్రభుత్వ స్థలం.. ప్రయివేటు స్థలం.. అంటూ తేడా లేకుండా కబ్జాలకు తెగబడుతున్నారు. సరిగ్గా ఇదే కోవలో సిరికొండ మండలంలోని మెట్టుమర్రి తండా గ్రామ పంచాయతీ పరిధిలో పల్లె ప్రకృతి వనం (విలేజ్ పార్క్)పై అక్రమార్కుల కన్ను పడింది. గుట్టు చప్పుడు కాకుండా స్థలాన్ని కాజేసేందుకు యత్నిస్తున్నారు. మెట్టుమర్రి తండా గ్రామ పంచాయతీ పరిధిలో పల్లె ప్రకృతి వనం కోసం గత ఐదేళ్ల క్రితం అటవీ శాఖ అధికారులు భూమిని కేటాయించారు. గ్రామ పంచాయతీ పరిధిలో రెవెన్యూ భూమి లేకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం.. అటవీ శాఖ అధికారులు తమ శాఖ పరిధిలో ఉన్న రెండెకరాల భూమిని పల్లె ప్రకృతి వనం కోసం కేటాయించారు. ఇదే ప్రాంతంలో మూషీర్‌నగర్ గ్రామ పంచాయతీకి సైతం రెండెకరాల భూమిని పల్లె ప్రకృతి వనం ఏర్పాటు కోసం కేటాయించారు. గ్రామ పంచాయతీ నిధులతో విలేజ్ పార్కులో కొన్ని మొక్కలను కూడా నాటారు. అయితే పార్కును ఆనుకొని పక్కనే ఉన్న అటవీ భూమిని కొందరు వ్యక్తులు కబ్జాకు పాల్పడుతున్నారు. పార్కును ఏర్పాటు చేసిన భూమిని కూడా అదే తండాకు చెందిన కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. అడవిలో చెట్లను నరికి భూమిని చదును చేసుకునే వారే ఇలా పాల్పడడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రయోజనాల కోసం ప్రభుత్వం పార్కును ఏర్పాటు చేస్తే కబ్జాకోరులు దాన్ని కూడా వదిలిపెట్టక పోవడంపై మండిపడుతున్నారు. ఇంతజరుగుతున్నా.. అడవిని నరికేస్తున్నా.. అటవీ శాఖ అధికారులెవ రూ అటువైపు కన్నెత్తి చూడడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్కుకోసం కేటాయించిన స్థలాన్ని కబ్జా చేస్తున్నా.. గ్రామపంచాయతీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ, అటవీ శాఖ అధికారులు స్పందించి కబ్జాకు గురవుతున్న పార్కు స్థలాన్ని కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

సేల్స్ రంగంలో రాణించాలనుకునే యువతి, యువకులకు మంచి అవకాశం



మీరు చేయవలసినదల్లా ఆంధ్రజ్యోతి దినపత్రికకు చందాదారులను చేర్పించటమే

ఆసక్తి, ఉత్సాహముగల అభ్యర్థులకు సేల్స్ రంగంలో... మెళకువలు నేర్పించి తగిన శిక్షణ ఇవ్వబడును.

- బుక్ చేసిన కాపీ ఒక్కింటికి రూ. 200/- చొప్పున కమీషన్ ఇవ్వబడును.
- ప్రతి ఒక్కరు నెలకు సుమారు రూ. 20,000/- పైన ఆదాయం పొందే అవకాశం కలదు.
- ప్రయాణపు ఖర్చులు అదనంగా ఇవ్వబడును.

-: అర్హతలు :-

- 19 సం॥రాల నుండి 25 సం॥రాల మధ్య ఉండాలి
- తెలుగు అనర్గళంగా మాట్లాడగలగాలి.
- పదవ తరగతి పాస్/ ఫెయిల్, ఆపైన

-: పనిచేయవలసిన ప్రాంతం :-

నిజామాబాద్, బోధన్ డివిజన్ ప్రాంతాలలో

ఇంటర్వ్యూ తేది : 16-08-2024

సమయం : ఉ॥ 10.00 గం॥ల నుండి 2.00ల వరకు

-: సంప్రదించవల్సిన చిరునామా :-

ఆంధ్రజ్యోతి కార్యాలయం

భారతీరాణి ఆసుపత్రి ప్రక్క వీధిలో, ఖలీల్‌వాడి, నిజామాబాద్.

సెల్: 99490 55399, 9985411454

ఆర్థిక ఇబ్బందులతో బోధన్ వ్యాపారి ఆత్మహత్య

● మెట్‌పల్లిలోని ఆర్‌బీ లాడ్జిలో ఘటన ● అప్పుల బాధ భరించలేకే సూసైడ్



బాలి రాజేందర్ (ఫైల్)

మెట్‌పల్లి , ఆగస్టు 13 : జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని ఆర్‌బీ రెస్టారెంట్‌లో మంగవారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణానికి చెందిన బాలి రాజేందర్(48) అనే వ్యాపారి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..

రాజేందర్ బోధన్ పట్టణంలో హర్షిని ట్రేడర్స్ పేరుతో సిమెంట్, ఇనుము వ్యాపారాన్ని 11 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నాడు. సోమవారం బోధన్ నుంచి కోరుట్లలోని తన బంధువుల ఇంటికి వచ్చాడు. రాత్రి కావడంతో ఇంటికి వెళ్లలేక పట్టణంలోని ఆర్‌బి రెస్టారెంట్, లాడ్జిలో గది తీసుకున్నాడు. మంగళవారం ఉదయం 3 గంటల సమయంలో ఓ వాట్సప్ గ్రూప్‌లో, తన భార్య శిరీషకు ఆర్థిక ఇబ్బందుల వల్ల తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సందేశం పంపాడు. అప్రమత్తమైన కుటుంబ సభ్యులు, స్నేహితులు 100 కాల్‌తో పాటు మెట్‌పల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు లాడ్జికి వెళ్లి చూసేసరికి రాజేందర్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని ఉన్నాడు. ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధ భరించలేకే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు రాజేందర్ రాసిన సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అయితే తనను ఇద్దరు మోసం చేశారని, 15 సంవత్సరాలుగా డబ్బులు ఇస్తానని ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆ ఇద్దరి వల్లే తనకు ఈ పరిస్థితి వచ్చిందని ఇద్దరు పేర్లు సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. అదే విధంగా పలు యాప్‌లలో భార్యకు తెలియకుండా లోన్లు తీసుకున్నాడని వాటి ఇబ్బందులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. తన కూతురు, కొడుకును స్నేహితులు ఆదుకుని ఉన్నత చదువులకు సహకారం అందించాలని అందులో కోరాడు. వ్యాపారి రాజేందర్‌ది స్వస్థలం మల్లాపూర్ మండలం మొగిలిపేట కాగా.. 15 ఏళ్ల క్రితమే బోధన్ వెళ్లి అక్కడే స్థిరపడినట్లు స్నేహితులు తెలిపారు. భార్య శిరిష ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. మృతుడికి ఎంత అప్పు ఉందన్న విషయమై పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...
రేపు మధ్యాహ్నం ఆటతో బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 2.45,6.45,9.45 | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 2.15,6.15,9.15

ఏసియన్ సత్యం - అమీర్‌పేట్	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PRASADS ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ASIAN ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	PVR ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి	Cinepolis సుధా - శాలిబండ	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	PVR ఎస్‌2 నోమ - మల్లాపూర్	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	TIVOLI టివోలి - సికింద్రాబాద్	షా షహెన్‌షా - చింతల్
INOX ఆలోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మిరాజ్ సినిమాస్ - చందానగర్	సినీ ప్లానెట్ - కొంపల్లి	INDIRA వెంకటరమణపద్మావతి - కాచిగూడ
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీటౌన్ - మియాపూర్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	ఏషియన్ రాధిక - కాప్రా	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	MOVIETIME మూవీటైమ్ - అమీర్‌పేట	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మరియు మీ అభిమాన థియేటర్లలో
PVR గలేరియా - పంజాగుట్ట	MOVIETIME ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి	GEETHA FILM DISTRIBUTERS	

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...
రేపే బ్రహ్మాండమైన విడుదల
Paid Premier Shows on Today at 7.05pm




సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | MYTHRI జగదాంబ 70ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్

శాంతి 70ఎంఎం - నారాయణగూడ	ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్	శ్రీలక్ష్మి క.మం - అల్వాల్	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్	తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి	సుష్మ70 ఎ/సి - వనస్థలిపురం	జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్	
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్	వైజయంతి 70 ఎ/సి - నాచారం	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఎస్‌2 నోమ - మల్లాపూర్	ఆలోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	స్కైమాల్ - సనత్‌నగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	మిరాజ్ సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	సినీటౌన్ - మియాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	సినీ ప్లానెట్ - కొంపల్లి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	మూవీటైమ్ - అమీర్‌పేట	జె.పి.సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఎం.పి మాల్ - కాచిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి	జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	MYTHRI MOVIE DISTRIBUTORS LLP	
ఆట్రియమ్ - గచ్చిబౌలి	నెక్లెస్ సత్వ - కవాడిగూడ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి		


స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...
రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | భ్రమరాంబ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	మిరాజ్ సినిమాస్ - చందానగర్	టివోలి - సికింద్రాబాద్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఆట్రియమ్ - గచ్చిబౌలి	ఎం.పి మాల్ - కాచిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	సినీటౌన్ - మియాపూర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎస్‌2 నోమ - మల్లాపూర్	జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	నెక్లెస్ సత్వ - కవాడిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఆలోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి	జె.పి.సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సుధా - శాలిబండ	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	స్కైమాల్ - సనత్‌నగర్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	MYTHRI MOVIE DISTRIBUTORS LLP	

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...
రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
శాంతి 70ఎంఎం ఎ/సి - నారాయణగూడ | రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,11.00,2.00,5.00,8.00,11.00	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 9.15,12.40,4.05,7.30,10.55	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.10,1.20,7.55,11.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.10,1.15,4.20,7.25,10.30	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 7.00,8.00,11.00,2.00,5.00,8.00,10.55
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.50,10.15,1.05,1.25,3.55,7.00,7.15,10.05	ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 9.35,1.00,7.25,10.50	మంత్రామాల్ - అత్తాపూర్ 10.05,1.15,4.30,8.00,11.20	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.25,1.30,4.35,7.40,10.45	స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,1.10,4.15,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.00,12.55,3.50,7.45,10.40	ఆట్రియమ్ - గచ్చిబౌలి 9.05,12.45,3.55,7.35,10.45	సుధా - శాలిబండ 10.10,1.20,8.00,11.20	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.50,1.10,7.30,10.50	టివోలి - సికింద్రాబాద్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,12.25,1.25,3.50,7.15,10.40	ఎస్‌2 నోమ - మల్లాపూర్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.05,1.15,4.30,8.00,11.20	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 9.30,12.50,7.10,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఆర్.కె. - బంజారాహిల్స్ 9.15,1.15,7.15,11.05	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 9.20,12.40,4.00,7.20,10.40	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 9.40,1.00,4.25,7.20,10.45	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 9.50,1.10,7.30,10.50	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 9.20,12.45,4.10,7.35,11.00	ఎం.పి మాల్ - కాచిగూడ 9.10,12.30,3.50,7.10,10.30	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.25,1.30,4.35,7.40,10.45	సినీటౌన్ - మియాపూర్ 9.30,1.30,7.20,11.10	షా షహెన్‌షా - చింతల్ 11.15,6.15
గలేరియా - పంజాగుట్ట 9.20,12.45,4.10,7.35,11.00	జిఎస్ఎమ్ - మదీనగూడ 9.40,1.00,4.20,7.40,10.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.05,1.10,4.25,7.15,10.25	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.30,1.30,7.20,11.10	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ఐకాన్ - హైటెక్‌సిటీ 9.20,12.45,3.55,7.35,11.00	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 9.30,12.50,4.10,7.30,10.50	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.20,1.25,4.30,7.35,10.45	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 8.00,4.30,7.30	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.00,10.15,12.15,3.30,4.45,6.45,10.00,11.00
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 9.10,12.45,4.00,7.35,10.50	ఆలోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.20,12.40,4.00,7.20,10.40	ఏషియన్ రాధిక - కాప్రా 10.10,1.15,4.20,7.25,10.25	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,1.15,4.30,7.30,10.55	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.10,1.15,4.20,7.25,10.30
	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,7.55,11.15			అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.15,4.30,7.30,10.40

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్	స్వప్న 70ఎంఎం ఎ/సి - కాటేదాన్
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్	సెన్సేషన్ సన్‌షైన్ 70 - ఖైరతాబాద్	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
తారకరామ 70 ఎ/సి - కాచిగూడ	సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి	BR హైటెక్ - మాదాపూర్	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి	రంగ 70ఎంఎం - జీడిమెట్ల	జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం	విజేత 70 ఎ/సి - బోరబండ	లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్
అర్జున్ 70 ఎంఎం - కూకట్‌పల్లి	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్	సాయిరాం 70ఎంఎం - పోచంపల్లి
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్	SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్	ఆరాధన 70 ఎ/సి - తార్నాక	శ్రీసాయిపూజా 70 ఎ/సి - సూరారం	ASIAN ముకుంద్ 70 - మేడ్చల్

వరంగల్	బాలాజీ 70 - సత్తుపల్లి	దుర్గ 70 - జగిత్యాల	PVR జెఆర్‌మాల్ - అర్మూరు	విష్ణురాం 70 - కోదాడ	తిరుమల70 - నిర్మల్
రాధిక ఎ/సి - వరంగల్	తార్ సినిమాస్ - పాల్వంచ	బాలాజీ 70 - జగిత్యాల	రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట	ASIAN తిరుమల - సూర్యాపేట	బాలాజీ 70 - బెల్లంపల్లి
ASIAN జెమిని - వరంగల్	**కరీంనగర్**	విమల్ ఎ/సి - సిరిసిల్ల	**మహబూబ్‌నగర్**	వెంకటేశ్వర 70- మిర్యాలగూడ	మహానంద - లక్సెట్టిపేట
PVR ఎస్‌2 - వరంగల్	SVC ప్రతిమ - కరీంనగర్	నటరాజ్ - హుజూరాబాద్	శ్రీనివాస 70- మహబూబ్‌నగర్	విట్రస్ సినీప్లెక్స్- మిర్యాలగూడ	**మెదక్**
ASIAN అశోక - హన్మకొండ	సాయికృష్ణ - కరీంనగర్	శ్రీరామ ఎ/సి - సుల్తాబాద్	AM తిరుమల - మహబూబ్‌నగర్	శ్రీనివాస - చౌటుప్పల్	సినీమ్యాక్స్ - మెదక్
ASIAN శ్రీదేవి - హన్మకొండ	ASIAN సాయికృష్ణ - మెట్‌పల్లి	ఎస్ఆర్ సినిమాస్- మంథని	SVC మల్టీప్లెక్స్ - గద్వాల్	మనోజ్ - దేవరకొండ	సంతోష్ 70 - గజ్వేల్
సూర్య క.మం. - మహబూబాబాద్	శ్రీనివాస - కరీంనగర్	**నిజామాబాద్**	వెంకటేశ్వర - ఆమన్‌గల్	శ్రీనివాస 70 - హుజూర్‌నగర్	ఎస్ సినిమాస్ - సంగారెడ్డి
కృష్ణ క.మం. - జనగాం	శ్రీనివాస 70 - గోదావరిఖని	లలిత - నిజామాబాద్	**నల్గొండ**	అచ్చిరెడ్డి 70 ఎంఎం - హాలియా	**రంగారెడ్డి**
ఖమ్మం	శ్రీరమణ - జగిత్యాల	PVR వేణు - నిజామాబాద్	తిరుమల 70 - నల్గొండ	**ఆదిలాబాద్**	శ్రీ తిరుమల - తాండూరు
శ్రీనివాస 70 - ఖమ్మం		గీతా - నిజామాబాద్	నటరాజ్ 70 - నల్గొండ	SVC గోల్డ్- మంచిర్యాల	
		శాంతి 70- కామారెడ్డి			

SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్	SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్	సంపూర్ణ 70 - వనస్థలిపురం
జగదాంబ - ఘట్‌కేసర్	తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	SVC ఈశ్వర్ - అత్తాపూర్	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల
ప్రశాంత్ 70 - సికింద్రాబాద్	సెన్సేషన్‌సన్‌షైన్ - ఖైరతాబాద్	SVC శివశక్తి 70 - కాప్రా	సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం
వెంకటరమణపద్మావతి - కాచిగూడ	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	స్వప్న 35 ఎ/సి - కాటెదాన్	నర్తకి 70 ఎ/సి - అల్వాల్
			శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	మిరాజ్ సినిమాస్ - చందానగర్	టివోలి - సికింద్రాబాద్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఆట్రియమ్ - గచ్చిబౌలి	ఎం.పి మాల్ - కాచిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	సినీటౌన్ - మియాపూర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎస్‌2 నోమ - మల్లాపూర్	జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	నెక్లెస్ సత్వ - కవాడిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఆలోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి	జె.పి.సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సుధా - శాలిబండ	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	స్కైమాల్ - సనత్‌నగర్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	MYTHRI MOVIE DISTRIBUTORS LLP	

'సీఎం రేవంత్‌రెడ్డితో ముడుపు విప్పించాలి'



ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డితో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఏర్గట్ల, ఆగస్టు 13: మండలంలోని కాంగ్రెస్ నాయకులు మంగళవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ఏర్గట్లలో కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న రేవంత్‌రెడ్డి సీఎం కావాలని చెట్టుకు ముడుపు కట్టడం జరిగిందన్నారు. ఏర్గట్లకు ఉన్న సెంటిమెంట్‌తో ఆయన సీఎం పీఠాన్ని అధిష్టించారని, ఆ ముడుపును సీఎంతో విప్పించాలన్నారు. దాని కోసం సీఎం రేవంత్‌రెడ్డి మండల పర్యటన కోసం తగిన సమయం కేటాయించేలా చూడాలని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని కోరారు. ఇందుకు సుదర్శన్‌రెడ్డి కూడా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, మండల పార్టీ సోమదేవరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

● ఎమ్మెల్యేకు మార్కెట్ కమిటీ సన్మానం

బోధన్‌రూరల్ : బోధన్ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించిన సందర్భంగా మంగళవారం బోధన్ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంకు సంధ్య దాములతో వైస్ ఛైర్మన్ చీల శంకర్‌లతో పాటు కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, వై.నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాజీ, శంకర్, గడ్డంశ్రీను, ప్రకాష్ ,అశోక్, శివప్రసాద్ తదితరులున్నారు.

మోర్తాడ్ బంద్ ప్రశాంతం



మోర్తాడ్‌లో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

మోర్తాడ్,ఆగస్టు13: మోర్తాడ్ మండల కేంద్రంలో బంగ్లాదేశ్‌లో హిందువులపై అమానుషంగా దాడులు చేయడం పట్ల విశ్వహిందు పరిషత్ పిలుపు మేరకు మంగళవారం మోర్తాడ్ బంద్ సంపూర్ణంగా జరిగింది. ఉదయం నుంచి వ్యా పార సంస్థలు, ఓటర్లు, ఇతర దుకాణాలు పూర్తి బంద్‌ను పాటించాయి. విశ్వ హిందు పరిషత్ నాయకులు, బీజేపీ నాయకులు మోర్తాడ్‌లో ప్రధాన వీధుల గుండా తిరుగుతూ బంద్ పాటింపజేశారు. అనంతరం పలు గ్రామాల నుంచి తరలివచ్చిన బీజేపీ నాయకులు, విశ్వహిందు పరిషత్ నాయకులతో కలిసి ఊరేగింపుగా వెళ్లి తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం బంగ్లాదేశ్‌లోని హిందువులను ఆదుకునేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నరేష్, నాయకులు తీగెల రమేష్, జైడి గంగారెడ్డి, సంగెం అనిల్, శ్రీనివాస్‌రెడ్డి, వినీత్ కుమార్, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: బంగ్లాదేశ్ హిందువులపై దాడుకు నిరసనగా హిందు సంఘాల పిలుపు మేరకు మంగళవారం కమ్మర్‌పల్లి బంద్ విజయవంతమయ్యింది. బంద్ కు సహకరించాలని ఒకరోజు ముందుగానే పిలుపున్విడంతో.. మంగళవారం ఉదయం నుండే దుకాణాలు,వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు మూసి ఉంచారు. బంద్ కారణంగా జనసంచారంలేక జాతీయరహదారి వెలవెలబోయింది. దాడులలో అసువులు బాసిన వారికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు.

రుద్రూరు: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా మంగళవారం హిందూ సంఘాలు ఇచ్చిన బంద్ రుద్రూరు మండల కేంద్రంలో విజయ వంతమైంది. మంగళవారం ఉదయం నుంచి దుకాణాలు, వ్యాపార స ముదాయాలు, పెట్రోల్ బంక్‌లు, పాఠశాలలు, స్వచ్ఛం దంగా మూసి ఉంచారు. హిందువులపై దాడులను వెంటనే నిలిపివేయాలని ఇందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రుద్రూరు తహసీల్దార్ వెంకటేశ్వ ర్లుకు వినతిపత్రాన్ని అందజేశారు.

పోతంగల్‌లో ఇసుక డంప్‌ల సీజ్

కోటగిరి,ఆగస్టు13: పోతంగల్ మండలంలోని కొడిచర్ల గ్రామంలో మంగళవారం ఇసుక డంప్‌లను తహసీల్దార్ మల్లయ్య సీజ్ చేశారు. కొడిచర్ల గ్రామంలో గుడి వద్ద ఐదు ట్రాక్టర్ల ఇసుక పోతంగల్ వెళ్లే దారిలో 20ట్రాక్టర్ల ఇసుక అక్రమంగా నిల్వ చేసినట్లు గుర్తించామన్నారు. సుమారు 25ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేశామని తహసీల్దార్ తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఇసుక వేలం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇసుక వేలంలో పాల్గొనే వారు 5వేల రూపాయలు చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు. గ్రామాలలో ఇసుకను అక్రమంగా నిల్వ చేస్తే వారిని గుర్తించి క్రిమినల్ చర్యలు చేపడతామని తహసీల్దార్ పేర్కొన్నారు.

నవీపేటలో ఇసుక టిప్పర్ పట్టివేత

నవీపేట,ఆగస్టు13: మండల కేంద్రంలోని దర్యాపూర్ తండా సమీపంలో సోమవారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్‌ను పట్టుకోవడం జరిగిందని తహసీల్దార్ నారాయణ తెలిపారు. రెంజల్ మండలం నీలా నుండి నవీపేట వైపు ఇసుక టిప్పర్ వస్తుండగా సంబంధిత టిప్పర్‌ను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందన్నారు. మంగళవారం టిప్పర్ యాజమానికి 20వేల రూపాయల జరిమాన విధించినట్లు తహసీల్దార్ తెలిపారు.

మొరం టిప్పర్ యజమానికి జరిమానా

నవీపేట,ఆగస్టు13: మండలంలోని ఫత్తేనగర్ శివారు నుండి నవీపేటకు అక్రమంగా తరలిస్తున్న మొరం టిప్పర్‌ను ఆదివారం పట్టుకోగా సంబంధిత టిప్పర్ యాజమానికి మంగళవారం 10వేల రూపాయల జరిమాన విధించినట్లు తహసీల్దార్ నారాయణ తెలిపారు. ఆదివారం రాత్రి నుండి ఫత్తేనగర్ శివారు నుండి అక్రమంగా నవీపేటలోని బర్కత్‌పుర కాలనీకి అక్రమంగా మొరం తరలిస్తుండగా సంబంధిత టిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారని మంగళవారం టిప్పర్ యాజమానికి జరిమాన విధించినట్లు తహసీల్దార్ వివరించారు.

బోధన్‌లో రౌడీ షీటర్ రిమాండ్

బోధన్‌రూరల్,ఆగస్టు13: బోధన్ పట్టణంలో మంగళవారం షేక్.అబ్బు అనే రౌడీ షీటర్‌ను పోలీసులు రిమాండ్ చేసినట్లు పట్టణ ఎస్ఐ వీరయ్య తెలిపారు. కోర్టు 14రోజుల పాటు జైలుశిక్ష విధించినట్లు ఆయన తెలిపారు. పట్టణంలో అకారణంగా ఎవరైనా ఆందోళనకు పాల్పడిన అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన, అల్లర్లకు పాల్పడిన, చట్టాలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాయని కొత్త చట్టాలను అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఓపెన్ స్కూల్ ఎస్ఎస్‌సీ, ఇంటర్ చదువుకునే వారికి అడ్మిషన్లు ప్రారంభం

వేల్పూర్,ఆగస్టు13: ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియేట్ చదువుకునే ఆసక్తి ఉన్న వారికి 2024-25సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు వేల్పూర్ హైస్కూల్ హెచ్ఎం ఎ.రాజన్న తెలిపారు. పదో తరగతి, ఇంటర్ చదువుకునేందుకు ఈనెల 8 నుంచి సెప్టెంబర్ 20వ తేదీ వరకు ఏటువంటి అపరాధ రుసుము లేకుండా అడ్మిషన్‌లు చేసుకోవచ్చన్నారు. అపరాధ రుసుముతో అక్టోబర్ 3వ తేదీ వరకు అడ్మిషన్ చేసుకోవచ్చన్నారు. పదో తరగతి అడ్మిషన్ చేసుకునే వారు ఇంత వరకు చదివిన టిసి, పుట్టిన తేదీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, రెండు ఫోటోలు, కుల, ఆదాయ జిరాక్స్‌లతో దరఖాస్తులు చేసుకోవాల న్నారు. ఇంటర్మీడియేట్ చదివే వారు పదవ తరగతి మెమో, టీసీ, కుల, ఆదాయ, ఆధార్, రెండు ఫొటోలు రెం డు జిరాక్స్‌లతో దరఖాస్తు చేయాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కోసం బోడ దేవనందం 9440839040, ఎస్.శైలజ 8522855825 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

మందకృష్ణకు స్వాగతం పలకడానికి
హైదరాబాద్ తరలివెళ్లిన మాదిగలు



మందకృష్ణ మాదిగకు స్వాగతం పలికేందుకు వెళ్తున్న వేల్పూర్ మాదిగలు

వేల్పూర్,ఆగస్టు13: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఎస్సీవర్గీకరణ సాధించిన అనంతరం తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఆయన స్వాగత ర్యాలీకి మంగళవారం వేల్పూర్ మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు నాయ కులు, మాదిగలు తరలివెళ్ళారు. తరలివెళ్ళిన వారిలో మండల ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద ప్రభాకర్ మాదిగ, బోయిడి బాలకిషన్ మాదిగ, బక్కోల్ల ప్రశాంత్ మాదిగ, చాట్లపల్లి రాహుల్ మాదిగ, గుడాల ప్రవీన్ మాదిగ, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులతో కలిసి మాదిగలు వెళ్ళారు.

సిరికొండ: మాదిగ ఉపకులాల రిజర్వేషన్లను సాధించి హైదరాబాద్ వస్తున్న మందకృష్ణ మాదిగకు స్వాగత కార్యక్రమానికి సిరికొండ మండలం నుంచి ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ముప్పై ఏళ్ల పోరాట కల నెరవేర్చిన కృష్ణన్నకు కృతజ్ఞులమని ఎంఆర్‌పీఎస్ జిల్లా కార్యదర్శి సంజీవ్ అన్నారు.హైదరాబాద్ తరలివెళ్లిన వారి సిరికొండ మాజీ సర్పంచ్ చిట్యాల రవిశంకర్, సంజీవ్,శ్రీదర్ తదితరులు ఉన్నారు.

జక్రాన్‌పల్లి: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగకు స్వాగతం పలికేందుకు మంగళవారం మండలంలోని తొర్లికొండ గ్రామం నుంచి మాదిగ సంఘసభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తరలివెళ్ళారు.తరలి వెళ్లిన వారిలో మాజీసర్పంచ్ రాజేశ్వర్, ప్రేమ్, మాదిగ సంఘాల సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఉన్నారు.

తపాలా స్కీంలను సద్వినియోగం చేసుకోవాలి

● ఇన్‌స్పెక్టర్ సౌత్ డివిజన్ అధికారి సుశ్మిత బెనర్జీ

డిచ్‌పల్లి,ఆగస్టు 13: తెలంగాణ విశ్వవిద్యాలయంలో మంగళవారం తపాలా శాఖ ఆధ్వర్యంలో అవగహన సదస్సును ఇన్‌స్పెక్టర్ ఆఫ్ నిజామాబాద్ సౌత్ డివిజన్ అధికారి సుశ్మిత బెనర్జీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తపాల శాఖ అందిస్తున్న స్కీంల గురించి మాట్లాడారు. సేవిం గ్ ఖాతాలు, ఇన్సూరెన్స్‌ఖాతాలు, జనసురక్ష స్కీం పథకాలపై అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది సబ్ పోస్ట్‌మాస్టర్ చరణ్, స్నేహిత్, సుశాంక్, రవి పాల్గొన్నారు.

జీవన భృతి పెంపు కోసం ఆందోళన



సిరికొండలో బీడీ కార్మికుల ర్యాలీ

సిరికొండ, ఆగస్టు 13 : శాసన సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు జీవన భృతి రూ.4016 పెంచాలని కోరుతూ సిరికొండలో బీడీ కార్మికులు ఆందోళన చేశారు. తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిరికొండ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసీల్దార్ రవీందర్‌రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు రామకృష్ణ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో పీసీసీ అధ్యక్షుడి హోదాలో బీడీ కార్మికులందరికీ జీవన భృతి రూ.2016 నుంచి 4016లకు పెంచుతామని హామీ ఇచ్చి తొమ్మిది నెలలు కావస్తున్న జీవన భృతి విషయంలో నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు. ప్రభుత్వం జీవన భృతి పెంచే వరకు పోరాడాలని రామకృష్ణ కార్మికవర్గానికి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.రమేష్, మండలనాయకులు పుష్పమానస, జమున, లావణ్యలత, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఆర్మూర్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

పోలీస్ డ్రెస్‌తో ఫోన్లు చేసే వ్యక్తులను నమ్మొద్దు

సిరికొండ, ఆగస్టు 13 : పోలీస్ డ్రెస్‌లో ఉండి ఫోన్‌కాల్ చేసే వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని సిరికొండ ఏఎస్సై దుర్గాప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలానికి చెందిన ముగ్గురు వ్యక్తులకు పోలీస్ డ్రెస్‌లో ఉండి ఫోన్లు చేశారని చెప్పారు. మీ కుమారులు గంజాయితో దొరికాడని కొంత డబ్బులు పంపిస్తే వదిలి పెడుతామని మోసపు, అబద్ధపు మాటలు చెపుతున్నారని ఏఎస్సై చెప్పారు.అలాంటి వారి మాటలు నమ్మి డబ్బులు పంపిస్తే మోసపోతారని ఆయన ప్రజలకు గుర్తు చేశారు. మండలంలోని న్యావనంది గ్రామానికి చెందిన ఒకరికి, మైలారం గ్రామానికి చెందిన మరొకరికి ఇలాంటి ఫోన్‌కాల్స్ వచ్చాయన్నారు.

రైతులు పంపుసెట్లకు కెపాసిటర్లను అమర్చుకోవాలి

సిరికొండ, ఆగస్టు 13 : విద్యుత్ పంపుసెట్లకు రైతులు కెపాసిటర్లను అమర్చుకోవాలని ట్రాన్స్‌కో డీఈ ఉత్తం జాడే రైతులకు విజ్ఞప్తి చేశారు. సిరికొండ మండలం కొండూర్ గ్రామంలో ట్రాన్స్‌కో సిబ్బంది నిర్వహించిన పొలం బాట కార్యక్రమానికి ఉత్తం జాడే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులను ఉద్దేశించి డీఈ మాట్లాడుతూ పంపుసెట్లకు 3కేవీఏఆర్ కెపాసిటర్లను అమర్చు కోవడం వల్ల మోటర్లు కాలిపోకుండ కాపాడుతాయని అన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడకుండా ఉంటుందన్నారు. ఓల్టేజీ ప్రొఫైల్ మెరుగవుతుందని ఆయన రైతులకు సూచించారు. కార్యక్రమంలో సిరికొండ ఏఈ చంద్రశేఖర్, ఎస్ఎల్ఐ బాలచంద్రం, లైన్‌మెన్‌లు పాల్గొన్నారు.



బీజేవైఎం ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ



ఆర్మూర్‌లో ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నాయకులు, యువకులు

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు13: పట్టణంలోని భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం హర్‌ఘర్ తిరంగాలో భాగంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా అంబేద్కర్‌చౌరస్తా నుంచి యోగేశ్వ రకాలనీ మీదుగా అంబేద్కర్‌చౌరస్తా వరకు చేరుకున్నారు. తిరంగ ర్యా లీలో బీజేవైఎం నాయకులు, యువకులు, విద్యార్థులు పాల్గొని వంద మీటర్ల జాతీయ జెండాతో జాతీయగీతం, వందేమాతరం నినాదాలు చే శారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయకుడు సంతోష్‌లు మాట్లాడుతూ యువకులు, విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమం లో బీజేవైఎం ప్రధానకార్యదర్శి మందుల బా లు,మాజీమున్సిపల్ ఛైర్మ న్ కంచెట్టి గంగాధర్, బీజేవైఎం పట్టణ అధ్య క్షుడు కలిగోట ప్రశాంత్, మండల అధ్యక్షుడు నరేష్, బీజేపీ నాయకులు జెస్సుఅనిల్, ఆకుల శ్రీనివాస్,నర్సారెడ్డి, యువకులు పాల్గొన్నారు.

మాక్లూర్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నేడు ప్రతీఒక్కరు తమ తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని బీజేపీ జిల్లా కా ర్యదర్శి గంగోని సంతోష్ పిలుపు నిచ్చారు. మన ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు విద్యార్థులు, యువతలో దేశభక్తి నింపాలని ఉద్దేశంతో హర్ ఘర్ తిరంగాలో భాగంగా మంగళవారం మండలంలోని దాస్ నగర్‌లో 500మంది యువత, విద్యార్థులతో జాతీయ గీతాలతో వందే మాతరం నినాదాలతో చెబుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో విజయ్ ఇంజనీరింగ్ కళాశాలల ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి మందుల బాలు, మండల అధ్యక్షుడు రమావత్ సురేష్, కార్యదర్శి ప్రవీన్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి: ఎడపల్లి మండల కేంద్రంలో మంగళవారం మండల బీజేవైఎం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులతో హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా భారీ జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు తోట వెంకటేష్, నాయకులు బండారి నర్సింలు, ప్రేమ్ కుమార్, రాకేష్, గంగాధర్, సుధాకర్, కిరణ్,విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

● బీబీపేటలో హర్ ఘర్ తిరంగా యాత్ర

దోమకొండ:: బీబీపేట మండల కేంద్రంలో మంగళవారం హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమం నిర్వహించారు. బస్టాండ్ ప్రాంతంలో మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ ఆదేశాల మేరకు కులమతాలకతీతంగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షుడు బి. రంజిత్‌గౌడ్ తెలిపారు. అంతకు ముందు బస్టాండ్ సమీపంలో గల స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలు కడిగి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో నక్క రవిందర్, పిడుగు శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజాగౌడ్, గ్రామ అధ్యక్షుడు సురేష్, శివ, మహేశ్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.













చేపూర్‌లో రోడ్డును పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

వివాదాస్పద రోడ్డును పరిశీలించిన కలెక్టర్

ఆర్మూర్‌రూరల్, ఆగస్టు 13: ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో మంగళవారం వివాదస్పద రోడ్డును జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు పరిశీలించారు. గత కొన్నేళ్లుగా స్మశాన వాటికకు వెళ్ళే రోడ్డు విషయమై గ్రామానికి చెందిన వ్యక్తికి గ్రామస్థులకు వివాదం కొనసాగుతోంది. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు గ్రామాన్ని సందర్శించి రోడ్డును పరిశీలించారు. గ్రామస్థులను వివరాలు అడిగితెలుసుకున్నారు. రోడ్డు స్థలం కెనాల్‌బౌండ్రీకి చెందిందని, గతంలో తాము రోడ్డు నిర్మించామని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణానికి గతంలో జిల్లా పరిషత్ నుంచి నిధులు కూడా మంజూరయ్యాయని, ఈ రోడ్డు గ్రామస్థులకు చెందిందేనని వారు కలెక్టర్‌కు వివరించారు. త్వరలోనే ఇరువురితో సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రాజాగౌడ్, ఏసీపీ బస్వారెడ్డి, తహసీల్దార్ గజానంద్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

రేపు జాతీయ జెండా ఆవిష్కరించనున్న ఈరవత్రి అనిల్

నిజామాబాద్ అర్బన్, ఆగస్టు 13: ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలో జాతీయ జెండాలను ఎగరవేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం పలువురు మంత్రులు, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్‌లకు ఇచ్చింది. ఈ మేరకు జిల్లాలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఈరవత్రి అనిల్ హాజరుకానున్నారు. ఆయన చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఉదయం 10గంటలకు జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరగనుంది.

యువకుడి ఆత్మహత్యాయత్నం

ఖిల్లా, ఆగస్టు 13: జిల్లా కేంద్రంలోని రూరల్ పోలీసు స్టేషన్‌లో మంగళవారం రాత్రి ఓ యువకుడు ఆత్మహత్యకు యత్నించాడు. నిజామాబాద్ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఓ గ్రామానికి చెందిన యువతి, హైదరాబాద్‌కు చెందిన రమేష్ అనే యువకుడితో ప్రేమలో పడింది. కుటుంబసభ్యులకు చెప్పకుండా ఇద్దరు మూడు రోజుల క్రితం హైదరాబాద్‌కు వెళ్లి వివాహం చేసుకున్నారు. కాగా మంగళవారం మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో రూరల్ పోలీసు స్టేషన్‌కు చేరుకుని పోలీసుల సహాయం కోరారు. సమాచారం అందుకున్న యువతీ కుటుంబసభ్యులు పోలీసు స్టేషన్‌కు చేరుకుని వారి ప్రేమను అంగీకరించలేక పోయారు. దీంతో యువతీ, యువకుడు పోలీసు స్టేషన్‌లోనే ఉండిపోయారు. చాలా సేపు వరకు పోలీసు స్టేషన్‌లో ఉండడంతో రమేష్ మనస్తాపానికి గురయ్యాడు. అదే సమయంలో ఎస్సై ఉన్నతాధికారుల సమావేశానికి వెళ్లడంతో.. రమేష్ వెంటనే ఎస్సై గదిలోకి వెళ్లి ఉరి వేసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన యువతీ వెంటనే అక్కడే విధుల్లో ఉన్న సిబ్బంది సహాయంతో యువకుడిని బయటకు తీసుకొచ్చారు. చికిత్స నిమిత్తం రమేష్‌ను పోలీసు వాహనంలో జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం యువకుడి పరిస్థితి నిలకడగా ఉంది. ఈ ఘటనపై ఏసీపీ రాజవెంకటరెడ్డిని వివరణ కోరగా.. ఇద్దరి ప్రేమకు యువతీ కుటుంబసభ్యులు అంగీకరించకపోవడంతో కౌన్సెలింగ్ నిర్వహించినట్లు చెప్పారు. కానీ ఆ యువకుడు ఆవేశంలో ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాడని తెలిపారు. ప్రస్తుతం యువకుడు చికిత్స పొందుతున్నాడని, క్షేమంగా ఉన్నాడని ఏసీపీ తెలిపారు.

ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభం

నిజామాబాద్ అర్బన్, ఆగస్టు 13: వరుణ్ మోటార్స్ ప్రైవేటు లిమిటెడ్ యాజమాన్యం మారుతి సుజికి ఇండియా లిమిటెడ్ 25 సంవత్సరాలుగా ఆటో మొబైల్ రంగంలో అగ్రగామిగా దూసుకువెళ్తూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగ పట్టభద్రులకు ఉపాధి అవకాశాలతో పాటు శిక్షణ ఇచ్చేందుకు ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించినట్లు ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ రాజు తెలిపారు. మంగళవారం నగరంలోని మాధవనగర్‌లోగల మారుతి ట్రూవాల్యూలో వరుణ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ రమణగుప్త, సర్వీస్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, విటిఐ ప్రిన్సిపల్ రాజమౌళి, సిబ్బంది సుమన్, ఐటిఐల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై దిశా నిర్దేశం

ధర్పల్లి, ఆగస్టు 13: స్థానిక సంస్థల ఎన్నికల కోసం అధికారులు సమాయత్తం అవుతున్నారు. ఇందులో భాగంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎండీవో బాలకృష్ణ ఓటరు జాబితాపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎంపీవో, కార్యదర్శులు, అధికారులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సుభాష్‌నగర్, ఆగస్టు 13: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్గో ఏజెంట్లను నియమించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నిజామాబాద్ రీజియన్ మేనేజర్ జానిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వస్తువులను ఇతర ప్రాంతాలకు బుక్ చేయడం, ఇతర ప్రాంతాల నుంచి వస్తువులను వినియోగదారులకు అందించడం ఏజెంట్ల పని అన్నారు. మండల స్థాయిలో 1000 రూపాయలు, జిల్లా స్థాయిలో 5వేల రూపాయలు డిపాజిట్ చేయాలన్నారు. కార్గో ద్వారా రాఖీలు, స్వీట్లు అతితక్కువ ఖర్చుతో వేగంగా భద్రంగా రవాణా చేస్తున్నామన్నారు. కార్గో సర్వీసుల కోసం ఆర్మూర్ డిపో 7396889496, బోధన్ డిపో 9014296638, నిజామాబాద్ డిపో-1 9154298727, డిపో-2 7396889496, బాన్సువాడ డిపో 9154298729, కామారెడ్డి డిపో 9154298729, ఆర్ఎం కార్యాలయం 8639963647 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

సేల్స్ రంగంలో రాణించాలనుకునే యువతి, యువకులకు మంచి అవకాశం

మీరు చేయువలసినదల్లా ఆంధ్రజ్యోతి దినపత్రికకు చందాదారులను చేర్పించటమే

ఆసక్తి, ఉత్సాహముగల అభ్యర్థులకు సేల్స్ రంగంలో... మెళకువలు నేర్పించి తగిన శిక్షణ ఇవ్వబడును.

- బుక్ చేసిన కాపీ ఒక్కింటికి రూ. 200/- చొప్పున కమీషన్ ఇవ్వబడును.
- ప్రతి ఒక్కరు నెలకు సుమారు రూ. 20,000/- పైన ఆదాయం పొందే అవకాశం కలదు.
- ప్రయాణపు ఖర్చులు అదనంగా ఇవ్వబడును.

-: అర్హతలు :-

- 19 సం॥రాల నుండి 25 సం॥రాల మధ్య ఉండాలి
- తెలుగు అనర్గళంగా మాట్లాడగలగాలి.
- పదవ తరగతి పాస్/ ఫెయిల్, ఆపైన

-: పనిచేయవలసిన ప్రాంతం :-

ఆర్మూర్, భీమ్‌గల్ డివిజన్ ప్రాంతాలలో

ఇంటర్వ్యూ తేది : 16-08-2024

సమయం : ఉ॥ 10.00 గం॥ల నుండి 2.00ల వరకు

-: సంప్రదించవల్సిన చిరునామా :-

ఆంధ్రజ్యోతి కార్యాలయం

దొండి మెడికల్ ఎదురుగా, బస్టాండ్ దగ్గర, ఆర్మూర్.

సెల్: 9908521686, 9985411454

ప్రజల ఆరోగ్య సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



ఆసుపత్రి పరిసరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

బోధన్‌రూరల్, ఆగస్టు 13: ప్రజల ఆరోగ్య సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం బోధన్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న సందర్భంగా రోగులు అధిక సంఖ్యలో ఆసుపత్రులకు వస్తున్నారని వైద్యులు ఓపిక, సమన్వయంతో రోగులకు వైద్య సేవలు అందించాలన్నారు. నర్సింగ్ స్కూల్‌ను, విద్యార్థుల వసతి గృహన్ని సందర్శించారు. అనంతరం వైద్యులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బోధన్‌ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి వైద్యుల కొరత ఉందని, ఒక ప్రసూతి వైద్యురాలిని నియమించామని, త్వరలోనే మరో ఇద్దరు ప్రసూతి వైద్యురాళ్ల నియామకం చేస్తున్నామన్నారు. ఆసుపత్రిలోని కాన్పుల విభాగంలో ఏసీలను ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలోనే బోధన్ ఆసుపత్రి కమిటీని వేస్తామన్నారు. ఇటీవల వైద్యుల ట్రాన్స్‌ఫర్‌లు జరిగాయని, కొంతమంది వచ్చారని, మరికొంతమంది రావాల్సి ఉందన్నారు. పూర్తిస్థాయి వైద్యులను నియమిస్తామన్నారు.

నా హయాంలోనే నర్సింగ్ స్కూల్ ప్రారంభం

గతంలో తన హయంలోనే బోధన్ ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థుల ఉన్నత ఉజ్వల భవిష్యత్ కోసం నర్సింగ్ స్కూల్‌ను ప్రారంభించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న నర్సింగ్ స్కూల్‌ను సందర్శించారు. విద్యార్థులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నర్సింగ్ విద్యార్థినుల వసతి గృహన్ని సందర్శించారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న నర్సింగ్ విద్యార్థినుల వసతిగృహంలో వర్షపు నీరు ఉరుస్తుండడంతో అక్కడి సమస్యలను విద్యార్థినులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్ విఠల్, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, పాషామొయినోద్దీన్, తలారి నవీన్, డాక్టర్ సందీప్, ఎడపల్లి మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, మందర్నా రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాము, చీల శంకర్, పైనరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన మేయర్



ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న మేయర్

నిజామాబాద్ అర్బన్, ఆగస్టు 13: సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల ఫొటో ఎగ్జిబిషన్‌ను మంగళవారం నగరంలోని గిరిరాజ్ కళాశాలలో మేయర్ దండు నీతూకిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వాతంత్ర పోరాట సమర యోధులను స్మరించుకోవడం నేటి యువతకు చాలా అవసరమన్నారు. సమరయోధులపై ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ఈ ఎగ్జిబిషన్ ద్వారా నేటి యువత ప్రేరణ పొంది దేశసేవకు తమను తాము తిరిగి అంకితం చేసుకోవాలని కోరారు. ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సాధనకు మన పూర్వీకులు చేసిన కృషిని, త్యాగాలను స్మరించుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ధర్మానాయక్, గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి, జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారిని రసూల్‌బీ, జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు.

ప్రాంతీయ పార్టీలు స్పందించకపోవడం దురదృష్టకరం

● ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దబజార్, ఆగస్టు 13: ప్రపంచ వ్యాప్తంగా హిందువులపై అనేక దాడులు జరుగుతున్నా.. ఈ దేశంలో సెక్యులర్ అని చెప్పుకునే జాతీయ, ప్రాంతీయ పార్టీలు స్పందించకపోవడం దురదృష్టకరమని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం నగరంలోని ఆర్ఆర్ చౌరస్తా నుంచి గాంధీచౌక్ చౌరస్తా వరకు భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు చరిత్రాత్మకంగా హిందూ మారణహోమం కంటే తక్కువేమీ కాదని బంగ్లాదేశ్‌లో మానవ హక్కుల సంఘం ఐన్‌వో సలీస్ కేంద్ర లెక్కల ప్రకారం 2013 నుంచి 2021 వరకు దాదాపు 4వేల దాడులు హిందువులపై జరిగాయని 27 జిల్లాల్లో హిందువుల ఇండ్లపై, వ్యాపారులపై దాడి చేసి దోచుకున్నారని అన్నారు. హిందూ మహిళలను అత్యాచారాలు చేసి పైసాచికంగా చిత్రహింసలకు గురి చేశారని అన్నారు. హిందువులు తమ మతం వారు కారని అక్కడి ఆసుపత్రుల్లో వైద్యం నిరాకరించినందుకు ఒకేరోజులో 73 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఇస్కాన్ ఆలయంపై దాడి చేసి దేవి దేవతలతో సహ దనం చేస్తున్న ఇన్ని సంఘటనలు బంగ్లాదేశ్ కాకుండా ప్రపంచ వ్యాప్తంగా హిందువులపై అనేక దాడులు జరుగుతున్నాయని అన్నారు. మన తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు సీఏఏ, ఎన్ఆర్‌సీకి వ్యతిరేకం అని 370 ఆర్టికల్ మళ్లీ అమలు చేస్తాననడం చూస్తూనే ఈ దేశం మీద కాంగ్రెస్ వారికి ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవాలన్నారు. హిందువులలో చైతన్యం రాకపోతే మన భారతదేశం కూడా మరో బంగ్లాదేశ్‌గా మారుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ హిందూ సంఘ్ పెద్దలు, నాయకులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కళాశాలల్లో ప్రవేశాలను పెంచాలి

నిజామాబాద్ అర్బన్, ఆగస్టు 13: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ విద్యాసంవత్సరానికి గాను ఈనెల 20 వరకు అడ్మిషన్లకు అవకాశం ఉందని, ప్రిన్సిపాళ్లు అడ్మిషన్లు చేయాలని డీఐఈవో రవికుమార్ తెలిపారు. మంగళవారం ప్రిన్సిపాళ్లతో డీ ఐఈవో కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. పదో తరగతి పాసైన పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన, మైనార్టీ విద్యార్థులను కళాశాలల్లో చేర్పించేందుకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ పూర్తి చేయాలని విద్యార్థుల డేటాను కంప్యూటర్‌లో నమోదు చేయాలని అన్నారు. కళాశాలల్లో పచ్చదనం పరిశుభ్రత కింద మొక్కలను నాటాలన్నారు. విద్యార్థులకు ర్యాగింగ్ నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించాలని అదేవిధంగా మత్తుపదార్థాలు, డ్రగ్స్, సెల్‌ఫోన్‌ల వాడకం నిషేధించాలని తెలిపారు.

నేడు నిజామాబాద్ బంద్

నిజామాబాద్ అర్బన్, ఆగస్టు 13: బంగ్లాదేశ్‌లో హిందువులపై, హిందు దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం నిజామాబాద్ నగరం బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు నగరంలోని వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు బంద్ పాటించాలని హిందూ ఐక్యవేదిక ప్రతినిధులు పిలుపునిచ్చారు. దీంతో నగరంలోని విద్యాసంస్థలు బుధవారం బంద్‌ను ప్రకటించాయి. వ్యాపార సంస్థలు సైతం స్వచ్ఛందంగా బంద్ పాటించేందుకు సన్నద్ధమవుతున్నాయి.



ఉమ్మెడ తీరంలో గోదావరి నదిలో ప్రవహిస్తున్న వరద

ఉమ్మెడ గోదావరిలో వరద ఉధృతి

నందిపేట, ఆగస్టు 13: మండలంలోని ఉమ్మెడ శివారులో ఉన్న గోదావరి నదిలో వరద ఉధృతి పెరిగింది. మండలంలోని ఉమ్మెడ, నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం పంచగుడి శివారుల మధ్యలో ఉన్న గోదావరిపై నిర్మించిన వంతెనను తాకుతున్నట్లు వరద నీరు కనిపిస్తోంది. మహారాష్ట్రలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా విష్ణుపురి, బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేసిన విషయం తెలిసిందే. ఆ ప్రాజెక్టుల నీరు దిగువకు ప్రవహించడంతో ఉమ్మెడ తీరంలో ఉన్న గోదావరి నదిలో వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువన ఉన్న మహారాష్ట్రలో వర్షాలు కురిస్తే గోదావరి నదిలో వరద నీరు పెరిగితే గట్టున ఉన్న పురాతన ఆలయం శ్రీ ఉమా మహేశ్వర ఆలయం మునగడం ఖాయం. నదిలో నీటి ప్రవాహం పెరగడంతో వంతెనపై ప్రయాణికులు ముఖ్యంగా యువత సెల్ఫీలు దిగుతున్నారు.

కార్మికులు సమ్మె విరమించాలి: మున్సిపల్ కమిషనర్

సుభాష్‌నగర్, ఆగస్టు 13: ఈనెల 15న బీఎల్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన కార్మికుల సమ్మెను విరమించాలని నగర పాలక సంస్థ కమిషనర్ మంద మకరంద్ కోరారు. ఔట్‌సోర్సింగ్ కార్మికులకు నిర్దేశించిన నిబంధనల ప్రకారం కేటగిరిలోని ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వేతనాలు చెల్లిస్తుందన్నారు. ఈ సమ్మె పట్టణంలోని నీటిసరఫరా పట్టణ పౌరుల జీవన ఉపాధిపై ప్రభావం చూపుతుందన్నారు. జీవో నంబరు 60 ప్రకారం ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా క్రమం తప్పకుండా వేతనాలు చెల్లిస్తున్నామని అన్నారు. కేటగిరి-1లో జీవో నంబర్ 40 ప్రకారం వెయ్యి రూపాయలు కూడా పెంచిందని పారిశుధ్య కార్మికులకు వెయ్యి రూపాయలు అదనంగా చెల్లిస్తున్నామని అన్నారు. ఇంజనీరింగ్ సెక్షన్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు 16,600 రూపాయలు చెల్లిస్తున్నామని అన్నారు. పట్టణ ప్రజల జీవనోపాధిపై ప్రభావం దృష్ట్యా సమ్మెను విరమించాలని కోరారు.

లంచం తీసుకున్న కేసులో విద్యుత్‌శాఖ ఏఈఈకు శిక్ష

ఖిల్లా, ఆగస్టు13: లంచం తీసుకున్న కేసులో విద్యుత్ శాఖ ఏఏఈకు ఏడాది కారాగార శిక్షతో పాటు రూ.10వేల జరిమానాను సెకండ్ అడిషనల్ స్పెషల్ జడ్జి ఏసీబీ కోర్టు నాంపల్లి న్యాయమూర్తి మహ్మద్ అఫ్రోజ్‌అక్తర్ మంగళవారం తీర్పు చెప్పినట్లు నిజామాబాద్ ఏసీబీ డీఎస్పీ శేఖర్‌గౌడ్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. జిల్లా కేంద్రం సుభాష్‌నగర్‌కు చెందిన కేసరి శ్రీనివాస్‌రెడ్డి తన, బంధువులకు చెందిన వ్యవసాయ పొలాలు మాక్లూర్ మండలం మదనపల్లి గ్రామంలో ఉన్నాయని, వాటికి కొత్త ట్రాన్స్‌ఫార్మర్, కొత్త కనెక్షన్ కోసం మాక్లూర్ విద్యుత్ శాఖ ఏఏఈ మచ్చ సదాశివ్‌కు విన్నవించుకున్నారు. కొత్త కనెక్షన్ ఇవ్వడానికి సదరు అధికారి రూ.5వేలు లంచం కావాలని అడిగాడు. కాగా తాను అంత ఇచ్చుకోలేనని రూ.3వేలు ఇస్తానని ఫిర్యాది విన్నవించగా అందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. కానీ లంచం డబ్బులు ఇవ్వడం ఇష్టం లేని సదరు ఫిర్యాది దారుడు శ్రీనివాస్‌రెడ్డి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్న ఏసీబీ అధికారులు 2008 జూలై 27న లంచం డబ్బులు ఇస్తుండగా మచ్చ సదాశివ్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ కేసును ఏసీబీ తరపున లక్ష్మిమనోజ్ఞ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించగా ఇరువర్గాల వాదనలు విన్న ఏసీబీ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు. తీర్పు ప్రకారం జరిమానా చెల్లించని పక్షంలో మరో మూడు నెలల సాధారణ కారాగార శిక్ష అనుభవించవలసి ఉంటుందని తీర్పు చెప్పారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలి

పెద్దబజార్, ఆగస్టు 13: అసాంఘిక శక్తులు ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులపై దాడులను అడ్డుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు వైద్యులు దామోదర్‌రావు, కొట్టూరు శ్రీశైలంలు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల నుంచి బస్టాండ్ మీదుగా తిలక్‌గార్డెన్ వరకు ఐఎంఏ వైద్యులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. ఐఎంఏ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపులో భాగంగా ఐఎంఏ ఆధ్వర్యంలో కలకత్తాలో పీజీ వైద్యురాలు మౌమితపై కొందరు దుండగులు అత్యాచారం చేసిన అమానుష దాడిలో ప్రాణాలు కోల్పోయిన ఘటనను నిరసిస్తూ ర్యాలీ నిర్వహించారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర ముఖ్య సలహాదారులు వైద్యులు రవీందర్‌రెడ్డి, వినోద్‌కుమార్ గుప్త, ఉపాధ్యక్షులు వైద్యులు విశాల్, జలగం తిరుపతిరావు, కార్యవర్గ సభ్యులు వైద్యులు దీపక్ రాథోడ్, హరీష్ స్వామి, అనుమల్ల సత్యనారాయణ, ఫరిదాబేగం, పద్మినిరెడ్డి, రాజేందర్, రాజశేఖర్, గీతా పాటిల్, అరుణ్, మెడికల్ కళాశాల వైద్య విద్యార్థులు, ప్రభుత్వ, అల్లసరోజనమ్మ నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో నేడు ఓపీ సేవలు బంద్

పెద్దబజార్, ఆగస్టు 13: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఓపీ సేవలు బహిష్కరిస్తున్నట్లు జూనియర్ డాక్టర్లు తెలిపారు. కలకత్తాలో జుడా వైద్యురాలి అత్యాచార ఘటనను నిరసిస్తూ తెలంగాణ వ్యాప్తంగా బుధవారం ఓపీ సేవలను నిలిపివేస్తున్నామని తెలిపారు. ఓపీ సేవలకు హాజరుకాబోమని జుడాలు నోటీసులు ఇచ్చారు.

ఆంధ్రజ్యోతి

కంట్రిబ్యూటర్లు కావలెను

నిజామాబాద్ జిల్లా పరిధిలో ఈ దిగువ పేర్కొన్న కేంద్రాల్లో వార్తల సేకరణకు కంట్రిబ్యూటర్లు కావలెను. అభ్యర్థుల కనీస విద్యార్హత ఇంటర్మీడియెట్. తెలుగు భాషలో చక్కని పరిజ్ఞానం, సంఘటనలను వార్తలుగా మలచగలిగే నైపుణ్యం ఉండాలి. అభ్యర్థులు సంబంధిత మండలవాసులై ఉండాలి.

-: పనిచేయవలసిన కేంద్రాలు :-

❖ నిజామాబాద్ కల్చరల్ ❖ నిజామాబాద్ క్రైం ❖ ముబారక్‌నగర్ ❖ బాల్కొండ ❖ ఆలూర్ ❖ చందూర్ ❖ భీమ్‌గల్ ❖ సాలూర ❖ పోతంగల్ ❖ బోధన్ టౌన్

ఆసక్తి గల అభ్యర్థులు తేది : 17-08-2024 (శనివారం) రోజున నిజామాబాద్ ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో ఉ॥10:30 గం॥లకు జరిగే రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూకు నేరుగా హాజరు కావలెను.

-: సంప్రదించవల్సిన చిరునామా :-

ఆంధ్రజ్యోతి కార్యాలయం

గొల్లపల్లి రోడ్, గ్రా॥ ధర్మారం (బి), మం॥ డిచ్‌పల్లి, జి॥ నిజామాబాద్.

సెల్: 99854 11461

CLASSIFIEDS

CHANGE OF NAME

I, PINDI ANUSHA (OLD NAME), H NO.5-90 VELPUR (V)&(M), NIZAMABAD (DIST)., T.S. HAVE CHANGED MY NAME AS BASA SNEHA W/O BASA MAHIPAL

AJZ

CHANGE OF NAME

I, PINDI GANGAMALLAIAH (OLD NAME), H.NO.2-9/1, BHEEMGAL (V)&(M), NIZAMABAD (DIST).,T.S. HAVE CHANGED MY NAME AS PINDI MALLAIAH S/O PINDI PEDDA GANGARAM (NEW NAME)

AJZ

CHANGE OF NAME

I, SAMIULLAH (OLD NAME), H.NO.3-108/75/7/2, BARDIPUR (V), DICHAPALLY (M), NIZAMABAD (DIST)., T.S. HAVE CHANGED MY NAME AS MOHAMMAD SAMIULLAH (NEW NAME)

AJZ

WANTED

LAB TECHNICIANS / NURSING STAFF / NIGHT DUTY LAB TECHNICIANS. (BALAJI PATHOLOGY LAB) CONTACT NO. 98481 75581,93466 05125

AJZ

మా చిత్రంలో నటించే అవకాశం

★ ... 7981403355కు పంపండి. ఫిలింనగర్ Hyd. ... AJH-002570

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-

నిజామాబాద్: 99484 06282

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.60	రూ.170	రూ. 200
వెన్‌కాబ్(కిలో)	రూ.70	రూ.180	రూ. 210

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.73,300	రూ.67,600	రూ.860

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : డెడ్‌పూల్ (ఇంగ్లీష్ 3డి) (10.00, 7.30) : శివం భజే (1.00) : కల్కి(3.45) : మురారి (10.30)

స్క్రీన్-2 : కమిటీ కుర్రాళ్లు (1.00, 7.25, 10.40) : రాయన్ (4.15)

స్క్రీన్-3 : కేస్ నంబర్-15 (11.30) : పాగల్ వర్సెస్ పాగల్ (1.55) : సింబా (4.25) : భవనమ్ (7.10, 10.10)

స్క్రీన్-4: కమిటీ కుర్రాళ్లు (11.40) : సంఘర్షణ (2.55) : లాండ్ మాఫియా (5.20) : ఆలియా బసూ గయాబ్ హై (హిందీ) (8.10) : తుఫాన్ (10.40)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : కమిటీ కుర్రాళ్లు (10.25, 1.25, 4.40) : కల్కి (1.25)

స్క్రీన్-2 : మురారి (10.05) : కమిటీ కుర్రాళ్లు (1.25, 10.45) : కల్కి(తెలుగు) (4.25, 7.40)

స్క్రీన్-3 : మురారి (10.05, 12.15, 3.50)

దేవి : కమిటీ కుర్రాళ్లు (11.15, 2.15) : రాయన్ (6.15, 9.15)

నటరాజ్ : భవనమ్ (11.00, 9.00) : మురారి (2.00, 6.00)

విజయ్: కల్కి(11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్